GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 275 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 03.04.2025 | పేజీలు : 3

## క్యూబాకు అండగా నిలుద్దాం

**-నిధి వసూలు చేస్తున్న సిఐటియు**



**టీ మీడియా, ఏప్రిల్ 2, అనంతపురం** :అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చిన్న దేశాలను కూడగట్టుకుని ముందుకెళ్తున్న క్యూబాను ఇబ్బందులకు గురి చేస్తున్న అమెరికాకు బుద్ధి చెప్పేలా భారత దేశ ప్రజలందరూ క్యూబాకు మద్దతుగా నిలవాలని సిఐటియు నాయకులు కోరారు. క్యూబాకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో అనంతపురం బుధవారం నాడు నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకిస్తున్న క్యూబాను అమెరికా ఇబ్బందులకు గురి చేసేలా దిగుమతిని పూర్తిగా నిలుపుదల చేసి అక్కడి ప్రజలకు తిండి లేకుండా చేస్తోందన్నారు. ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రపంచ కార్మిక వర్గానికి క్యూబా స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజలందరికీ విద్యను సమానంగా అందిస్తున్న దేశమన్నారు. విద్య, వైద్యంలో నేటికీ ఒక శాతం కూడా ప్రయివేటు రంగం క్యూబాలో అడుగుపెట్టకుండా ప్రజల హక్కుగా ఉన్నాయన్నారు. సోషలిస్టు విధానాలను సంపూర్ణంగా అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్న క్యూబాపై అమెరికా చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేలా దేశ ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వై.వెంకట్ నారాయణ, హమాలీ యూనియన్ నాయకులు ఆదినారాయణ, వెంకటేశులు, రాజన్న, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.







# ఉత్సాహంగా సిపిఎం అఖిల భారత మహాసభ

- మధురైలో ప్రారంభం
- లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో చేతులు
- పార్టీ పొలిట్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్

**టీ మీడియా, ఏప్రిల్ 2, మధురై** : సిపిఎం 24వ అఖిల భారత మహాసభ ఉత్సాహంగా తమిళనాడు మధురైలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభమయ్యాయి. వెణ్మణి అమరవీరులను స్మరించుకుంటూ కళాకారులు గీతాలు ఆలపించారు. వెణ్మణి అమరవీరుల స్మారక పతాకాన్ని కేంద్ర కమిటీ సభ్యులు యు.వాసుకి స్వీకరించి, పార్టీ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ ఎకె. పద్మనాభన్‌కు అందజేశారు. ఆ తరువాత మహాసభ ప్రారంభ సూచికగా సీనియర్ నేత బిమన్‌బసు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ అధ్యక్షతన ప్రారంభ సభ ఆరంభమైంది. మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.బాలకృష్ణన్ స్వాగతోపన్యాసం చేశారు.అనంతరం పార్టీ పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ.. బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటాన్ని విజయవంతం చేయడానికి, విస్తృత ఐక్యతను నిర్మించడానికి అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో చేతులు కలపడానికి సిపిఎం కట్టుబడి ఉందని పార్టీ పొలిట్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ అన్నారు. వామపక్ష ఐక్యతను బలోపేతం చేయడానికి, వామపక్ష రాజకీయ ప్రమేయాన్ని విస్తరించడానికి ఇది సమయమని పేర్కొన్నారు. నయా-ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు మాత్రమే నిరంతర పోరాటం చేస్తున్నాయని వెల్లడించారు. హిందుత్వ నయా-ఫాసిజాన్ని నిరోధించడానికి వామపక్షాలు కూడా సైద్ధాంతిక పోరాటం చేస్తున్నాయని పేర్కొన్నారు. మన దేశంపై సామ్రాజ్యవాద దాడులను వామపక్షాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని ప్రకాష్ కారత్ తెలిపారు.

మిగతా 3లో..

# హెచ్‌సీయూ భూములు



## హైకోర్టు కీలక ఆదేశాలు

**టీ మీడియా, ఏప్రిల్ 2, హైదరాబాద్** :సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. సదరు భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు.

**వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు..**

ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. సదరు భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషనర్లు.. తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది.

**న్యాయవాది రవిచందర్.**

ఆ క్రమంలో న్యాయవాది రవి చందర్ తన వాదనలు వినిపించారు. గత ఏడాది అంటే 2024, జూన్‌లో ప్రభుత్వం 54 జీవో తీసుకొచ్చిందని తెలిపారు. ఈ జీవోలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇచ్చినట్లు వెల్లడించారన్నారు. ఒక వేళ ఆది ప్రభుత్వ భూమి అయినా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టి వేయాలంటే ముందుగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.

అయితే గత కొన్ని రోజులుగా ఈ భూముల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. భారీ వాహనాలు, పెద్ద పరికరాలను వినియోగించి చెట్లను కొట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ హైకోర్టు దృష్టికి న్యాయవాది రవిచందర్ తీసుకు వెళ్లారు.అలాగే ఈ చర్యలను అడ్డుకొని.. నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తున్నారని కోర్టుకు తెలిపారు. పోలీసులను వినియోగించి.. ప్రభుత్వం ఈ భూమిలో పనులు చేయిస్తుందని చెప్పారు. ఆ క్రమంలో నిబంధనలు ఉల్లంగిస్తూ పనులు నిర్వహిస్తున్నారని హైకోర్టుకి ఆయన వివరించారు.


**వట ఫౌండేషన్..**

ఇక వట ఫౌండేషన్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి.. హైకోర్టుకు తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు.ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని .. ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు.ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు.ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# ముగ్గురు పిల్లలను చంపిన తల్లి

### వివాహేతర సంబంధం కారణంగా

### అమీన్‌పూర్ కేసులో కీలక మలు



టీ మీడియా, ఏప్రిల్ 2, సంగారెడ్డి : అమీన్‌పూర్ చిన్నారుల హత్య కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. పిల్లలను తల్లే హత్య చేసిందని పోలీసులు తేల్చారు. వివాహేతర సంబంధం కారణంగా వారి అడ్డుతొలగించుకోవాలనుకున్న తల్లి రజిత పిల్లలను గొంతునులిమి చంపినట్లు విచారణలో ఒప్పుకుంది. దీంతో రజిత, ఆమె ప్రియుడు శివకుమార్?ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపిన వివరాల మేరకు రజిత అలియాస్ లావణ్యను ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుతున్న సమయంలో తన కన్నా వయసులో 20 సంవత్సరాలు పెద్దవాడైన అవురిచింతల చెన్నయ్యతో పెళ్లి జరిగింది. వీరికి సాయి కృష్ణ(12), మధుప్రియ(10), గౌతమ్(8) పిల్లలున్నారు. మూడు సంవత్సరాలుగా వీరంతా అమీన్?పూర్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్?గా, రజిత ప్రైవేట్ స్కూల్ టీచర్?గా పని చేస్తున్నారు. ఆరు నెలల క్రితం రజిత పదో తరగతి క్లాస్?మేట్స్? అంతా కలిసి గెట్? టుగెదర్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో క్లాస్?మేట్ శివతో పరిచయం కాస్త ముదిరింది. అది కాస్త చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ చేసుకునేవారు. అది కాస్త శారీరకంగా కలిసే వరకు వెళ్లింది. రజిత, చెన్నయ్య మధ్య 20 ఏళ్ల వ్యత్యాసం ఉండటంతో భర్తతో కలిసి ఉండటం ఇష్టముండేది కాదు. దీంతో అతనితో తరచూ గొడవ పడుతుండేది.

### చంపేస్తానని సమాచారం చెప్పి మరీ

శివకుమార్ కలిసినప్పటి నుంచి తన జీవితం ఆనందంగా ఉందని, అతనికి పెళ్లి కాకపోయేసరికి ఎలాగైన పెళ్లి చేసుకోవాలని అనుకుంది. ఈ విషయమై రజిత, శివను అడగ్గా 'నీకు పెళ్లి కాకపోయి ఉంటే, పిల్లలు లేకుండా ఉంటే పెళ్లి చేసుకుంటానని' చెప్పడంతో ఎలాగైన భర్త, పిల్లల అడ్డు తొలగించుకోవాలనుకుంది. ఈ క్రమంలో మార్చి 27న సాయంత్రం 6 గంటలకు పిల్లలను చంపేస్తానని శివకు చెప్పింది. అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10 గంటలకు ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్లిన సమయంలో ముగ్గురు పిల్లను టవల్?తో గొంతు నులిమి చంపింది. ఆ కేసులో ఏ-1 రజిత, ఏ-2గా శివకుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ ఎవరికి ఇస్తారు

**- ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

**టీ మీడియా, ఏప్రిల్ 2, హైదరాబాద్ బ్యూరో** : అగ్రకులాల పేదలకు(ఈడబ్ల్యూసీ) ప్రభుత్వాలు విద్యా, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నాయి. ఈ వర్గాల విద్యార్థులు తహసీల్(మండల రెవెన్యూ అధికారి) కార్యాలయాల్లో ముందుగానే ధ్రువపత్రం తీసుకుంటే ఒత్తిడి లేకుండా ఉంటుంది. అడ్మిషన్లు మొదలయ్యాక ప్రయత్నిస్తే కాలహరణం, సాంకేతిక సమస్యలు ఎదురయ్యే అవకాశముంది.

**ఏం చేయాలి**

ఆధార్ కార్డుతో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, రేషన్‌కార్డు, అఫిడవిట్ జతచేసి రూ.45 చెల్లించి మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తులను సంబంధిత ఆర్ఐ(రెవెన్యూ ఇన్?స్పెక్టర్?), తహసీల్దార్(ఎంఆర్వో) విచారిస్తారు. అర్హులని తేలితే మీకు ఈడబ్ల్యూసీ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.

**అర్హులు ఎవరంటే?**

ఫ్యామిలీ మెంబర్స్ మొత్తం ఆదాయం (తల్లిదండ్రులతోపాటు కుటుంబంలో 18 సంవత్సరాలకు పైబడిన) ఏడాదికి రూ.8 లక్షల లోపు ఉండాలి. ఐదు ఎకరాల కంటే తక్కువ భూమి ఉండాలి. నివసించే ఇల్లు వెయ్యి చదరపు అడుగులకన్నా తక్కువ ఉండాలి. ఒక వేళ ఇంటి స్థలం గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే 200 గజాల కంటే తక్కువ ఉండాలి. బల్దియాలు, కార్పొరేషన్లలో 100 గజాల లోపు ఉండాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు నిజమని తేలితే సర్టిఫికెట్ జారీ చేస్తామని నాంపల్లి తహసీల్దార్ జి.దేవాసింగ్ తెలిపారు.

## శాంతి చర్చలకు మేము సిద్ధం

**కేంద్రానికి మావోయిస్టుల లేఖ**



**టీ మీడియా, ఏప్రిల్ 2, న్యూఢిల్లీ** : భారత్‌ని మావోయిస్ట్ రహిత దేశంగా మార్చాలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'యాంటీ మావోయిస్టు ఆపరేషన్'ను దూకుడుగా కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఎన్‌కౌంటర్లలో గత వందరోజుల్లోనే భద్రతా బలగాలు 120 మందకిపైగా మావోయిస్టులను హతమర్చాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ప్రతిపాదిస్తే.. కాల్పుల విరమణకు సిద్ధమని మావోయిస్ట్ కేంద్ర కమిటీ సంచలన ప్రకటన చేసింది. 'ప్రజల కోసం ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలి. యాంటీ మావోయిస్టు ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలి. ఛత్తీస్‌గఢ్, ఒడిషా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణలో జరుపుతున్న హత్యాకాండను ఆపాలి' అని మావోయిస్టు కేంద్ర కమిటీ కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొంది. శాంతి చర్చలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి. అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం" అని మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభరు పేరుతో లేఖ విడుదలైంది. దీనికి కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ముస్లింల హక్కులను ఉల్లంఘించడమే

**-మెహబూబా ముఫ్తీ**




**టీ మీడియా, ఏప్రిల్ 2, శ్రీనగర్** :

వక్ఫ్ సవరణ బిల్లుతో మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను ఉల్లంఘిస్తోందని పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పిడిపి) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం లోక్‌సభలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ సవరణ బిల్లుని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుపై ఆమె మాట్లాడారు. ముస్లింలే లక్ష్యంగా ఈ బిల్లుని ప్రవేశపెట్టారని, ముస్లింల ఆస్తులను లాక్కునే ప్రయత్నమని దుయ్యబట్టారు. గత పదేళ్లుగా ముస్లింలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగమే ఇది అని, ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లుతో ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తోందని ముఫ్తీ ఒక ప్రకటనలో తెలిపారు.హిందూ -ముస్లిం ఐక్యతకు ప్రతీక అయిన "గంగా -జముని తెహజీబ్"ను ప్రస్తావిస్తూ.. దేశంలో సోదరభావాన్ని బిజెపి దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ చర్యలతో కలిగే దీర్ఘకాల పరిణామాలపై బిజెపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ప్రస్తుతం బిజెపి అధికారంలో ఉండవచ్చని, కానీ రేపు బిజెపి అధికారంలో ఉండకపోవచ్చని ..కానీ వారు వెళ్లే సమయానికి దేశం మొత్తం నాశనమైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింల హక్కులను ఉల్లంఘిస్తోందని, కానీ రాబోయే కాలంలో దేశ మొత్తం దీని పరిణామాలను అనుభవించాల్సి ఉటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఖాళీగా దర్శనం ఇస్తున్న ఆర్టిఐ బోర్డు

## నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు




**టీ మీడియా, ఏప్రిల్ 2. వనపర్తి బ్యూరో:** ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారంను అడిగి తీసుకునే అధికారం ప్రతి సామాన్యుడికి ఉంది. ప్రతి ఆఫీస్ కు వెళ్లి పని చేయించుకోవడం తన కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టంతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005వ తేదీన సమాచార హక్కుచట్టం- 2005- భారతదేశ మంతటా అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు చట్టం ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ఇంతకు ముందు పార్లమెంటు, చట్టం ద్వారా ప్రజలందరికి కలిగింది. ప్రభుత్వ అధికారులు అడగక పోయినా వారంతట వారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారుల పేర్లు వారి ఫోన్ నెంబర్లను, ప్రజలకు కనిపించే విధంగా బోర్డుమీద స్పష్టంగా రాసి ఉంచాలి. సమాచార హక్కు చట్టంలో మొత్తం 6 అధ్యాయాలు, 31 సెక్షన్లు ఉన్నాయి. కానీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో సమాచార హక్కు చట్టం తుంగలో తొక్కుతున్నారు. సమాచారం ఇచ్చేది ఏమో కానీ సమాచార హక్కు చట్టం బోర్డును కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనపర్తి జిల్లా ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఖాళీగా దర్శనమిస్తుంది. సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఇంత వరకు సమాచార హక్కు చట్టం బోర్డులో అప్పిలేట్ అధికారి పేరును, సహాయ సమాచార అధికారి పేరును ఇంతవరకు నోటీసు బోర్డులో చేర్చలేదు. సమాచార బోర్డు ఏర్పాటుతో పాటు, సమాచారం ఇవ్వడం లోనూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయం లోనే బోర్డును ఏర్పాటు చేయడంలో పరిస్థితి ఇలా ఉంటే మారుమూల మండల కేంద్రాలలో అధికారుల పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆలోచిస్తున్నారు.

# జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం



**టీ మీడియా, ఏప్రిల్ 2, మేడ్చల్:** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర , మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి పాల్గొన్నారు

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేపట్టాలి

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో ప్రజా సేవకులు ప్రశ్నించే గొంతుక దయానంద్ ముదిరాజ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్కునివాళులుఅర్పించారు. వీరత్వంలో చత్రపతి శివాజీ మహరాజ్ కి ఏ మాత్రం తీసిపోని బహుజన వాది సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. నల్గొండ కోటకు రాజుగా పరిపాలన నచ్చని కొందరు సర్దార్ సర్వాయి పాపన్న పై బహద్దూర్ షా కు కట్టుకథలు చెప్పి యుద్ధానికి పురమాయించారని చరిత్ర తెలుపుతుంది.




సామాజిక విప్లవ కారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఛాయా చిత్రాన్ని బ్రిటీష్ వారు లిపెన్ మ్యూజియంలో పెట్టుకున్నారు. ఇలాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది. అస్తిత్వంతో తెచ్చుకున్న తెలంగాణలో వనపర్తి పట్టణంలో బహుజన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ చేపట్టాలని అడ్డంకులు ఏవైనా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరా

## ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, ఏప్రిల్ 2,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6వ తేదీన పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు

## న్యాయవాది వృత్తికి గౌరవాన్ని పెంచాలి

-జిల్లా సగర సంఘం సభ్యులు

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** న్యాయవాది వృత్తిలో విశేష సేవలు అందిస్తూ, వనపర్తి బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన సగర పోతులపల్లి శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన నాచహళ్లి రాజు లను మంగళవారం వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తికి గౌరవం పెరిగేలా పనిచేయాలన్నారు. చిలక సత్యం సాగర్, పల్లె సత్యనారాయణ, చిలక బాలస్వామి, గంగాపురి స్వామి, చీర్ల నాగేందర్, చీర్ల ఆంజనేయులు, చీర్ల జనార్ధన్,వీరాస్వామి, చీర్ల ఆంజనేయులు , చీర్ల మహేష్ సాగర్ పాల్గొన్నారు.



## సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది

-శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రా త్మకమైనది. ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఘనపూర్ మండలం లోని 3వ నెంబర్ చౌక ధర దుకాణంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి వనపర్తి జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగు తుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ. 5481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందనీ తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగ లేకపోయిన ప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్దమందడి మండలంలోని ఒకటవ నెంబర్ రేషన్ షాపు, వనపర్తి మున్సిపాలిటీ లోని 1,9,20వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో , గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహాశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు శాసన సభ్యుల వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అత్యాచారం కేసులో కీలక విషయాలు

**- నిందితులను రిమాండ్‌కు**



**టీ మీడియా, ఏప్రిల్ 2, నాగర్‌కర్నూల్ :** మార్చి 27న నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట మండలం అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో ఓ మహిళపై అత్యాచారం జరిగిన ఘటన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేసి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆ నిందితులను పోలీసులు రిమాండ్?కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాలు, గత నెల 27న నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండపేట మండలం పరిధిలోని అభయాంజనేయస్వామి దేవాలయానికి ఒక మహిళ తన కుటుంబ సభ్యులతో దర్శనం చేసుకున్నారు. అనంతరం అక్కడే నిద్ర చేయడానికి పూనుకున్నారు. రాత్రి 11 గంటల సమయంలో దేవాలయం వెనుక భాగంలో ఉన్న నిర్మాణుష్య ప్రాంతంలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి తన సమీప బంధువుతో కలిసి వెళ్లారు. వీరిని అక్కడే ఉన్న నలుగురు నిందితులు గుర్తించి వారిని అనుసరించారు. కొద్దిదూరం వెళ్లాక చింత చెట్టు కింద మహిళతో పాటు వచ్చిన మహిళను బెదిరించారు. అనంతరం ఆ నలుగురు నిందితులు మరో ముగ్గురు నిందితులను ఫోన్ చేసి పిలిపించి మహిళతో పాటు వచ్చిన వ్యక్తిపై దాడి చేశారు. ఇలా మొత్తం ఏడుగురు నిందితులు మహిళపై అత్యాచారానికి పాల్పడ్డారు. కాగా నిందితులు అంతా 20 నుంచి 28 వయసు గలవారేనని జిల్లా ఎస్పీ వివరాలు వెల్లడించారు. అత్యాచారం చేసిన అనంతరం నిందితులు మహిళ వెంట వచ్చిన వ్యక్తిపై దాడి చేసి రూ. 6వేల నగదును దోచుకున్నారని తెలిపారు. ఆ తర్వాత ఈ ఘటనను ఎవరికైనా చెబితే చంపేస్తామని వారు బెదిరించారని వివరించారు. ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు బయటపెడతామని బెదిరించారన్నారు. అత్యాచారం చేయడంతో పాటు : ఘటన తర్వాత సోమవారం మహిళ, సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్?, సేకరించిన ఆధారాలు, ఐటీ సెల్? సహకారంతో నిందితులను గుర్తించి త్వరితగతిన గుర్తించామని జిల్లా ఎస్పీ గైక్వాడ్? తెలిపారు. మహిళపై అత్యంత పాశవికంగా అత్యాచారానికి పాల్పడటంతో పాటు మహిళ చేత యూరిన్? తాగించారని ఎస్పీ వెల్లడించారు. ఈ ఏడుగురు నిందితులు గతంలో చిన్న చిన్న నేరాలకు పాల్పడే వారిని సమాచారం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం : ఆ ఏడుగురు నిందితులు దేవాలయ సమీపంలో భక్తులను బెదిరించి నగదు దోచుకునేవారని గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. జ్యుడీషియల్? రిమాండ్? తర్వాత మళ్లీ పోలీసు కస్టడీని కోరి వాటి వివరాలను పూర్తిగా సేకరిస్తామని చెప్పారు. బాధిత మహిళకు పూర్తి న్యాయం జరిగేలా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళకు జీవనోపాధి కల్పిస్తామని చెప్పారు.

**నిందితుల వివరాలు**

మార్పాకుల ఆంజనేయులు,ఎండి సాధిక్ బాబా,వగుల్దాస్ మని(మణికంఠ),కార్తీక్,మట్ట మహేశ్‌గౌడ్,హరీశ్ గౌడ్,మట్ట ఆంజనేయులు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఘన నివాళులు

-అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ముందు ఆయన విగ్రహాన్ని పెట్టి ముసుగు తొలగించకుండా ఉండటాన్ని నిరసిస్తూ , అక్కడే ఆయన వర్ధంతిని నిర్వహించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తిలో మహనీయుల విగ్రహాలపై అగ్రకులాల నాయకులచే రాజకీయ గ్రహణం ఏర్పడిందని, అందుకే బీసి మహనీయుల విగ్రహాల దగ్గర రాజకీయం చేయకుండా త్వరగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రారంభం చేయాలని కోరుతూ గౌడ అన్నలపై గౌరవంతో వారి సూచనలతో అందరూ కలిసి విగ్రహం ప్రారంభ చేసే విధంగా పదిహేను రోజుల్లో ఏదైనా తేదీ ప్రకటించాలని కోరుతూ ఒక విన్నపం చేశారు. లేనియెడల మేమే ముందుకు వస్తామని 15 రోజుల్లో కార్యాచరణ చేస్తామని. ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు ఎస్సీ ఎస్టీ మార్నింగ్ మానిటరింగ్ మెంబర్ గంధం నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాడి యాదయ్య, భాస్కర్, సత్యం సాగర్, శ్రీధర్ గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్

-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, యువ నాయకులు సాయిచరణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, క్యామరాజు, ఎల్లగౌడు, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** వనపర్తి మండలం కదుకుంట్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా బుధవారం కదుకుంట్ల గ్రామంలోగౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగానివాళులర్పించడం జరిగింది. ఇట్టికార్యక్రమంలో వనపర్తి మండల ప్రెసిడెంట్ తిరుపతయ్య గౌడ్, మండలం ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బొజ్జన్న గౌడ్,మన్యం గౌడ్, మోహన్ గౌడ్, అశోక్ గౌడ్,మన్యం గౌడ్, రాజు గౌడ్, నాగన్న గౌడ్తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ,డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ సాగర్ రింగ్ రోడ్ హెచ్ పి ఆర్ కన్వెన్షన్ హాల్లో గోపాల్పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి బంధువుల వివాహానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నేషనల్ హెడ్ హెల్త్ ప్రొఫెషనల్ అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ అధికార ప్రతినిధి విగ్నేష్ ,బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

# పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తాం

**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల విద్యార్థులు**



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** పదో తరగతి పరీక్షలు పెబ్బేర్ లోని వివిధ కేంద్రాల్లో పరీక్షలు రాసినా పదో తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యపార్ల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఈశ్వర్ రెడ్డి, మొహినొద్దీన్‌లతో కలసి విద్యార్థులు సంతోషం తెలియ జేసారు. అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఉన్నడము వల్ల పరీక్షలు బాగా రాయడం జరిగిందన్నారు. 100% ఫలితాలు సాదిస్తాం మన్నారు. పాఠశాల విద్యార్థుల పరీక్షలు బాగా రాయడం చేత ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఈశ్వర్ రెడ్డి మొహినొద్దీన్ సంతోషం వ్యక్తత పరిచారు.

## దశదినకర్మకు హాజరైన జిల్లెల



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** హైదరాబాద్ నాంపల్లి ఆసిఫ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు హైమావతి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె దశదినకర్మకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హైమావతి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. హైమావతి లాంటి నిబద్ధత గల నాయకురాలు లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. హైమావతి కార్పొరేటర్ గా తక్కువ మెజార్టీతో ఓడిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఆమె అభిమానులు పాల్గొనడం జరిగింది.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఎండలు మండి పోతున్నాయి నెలరోజుల ముందుగానే ఎండలు ప్రారంభ మయ్యాయి కావున వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కలో ఉండే బస్ స్టాప్ దగ్గర వనపర్తి నుంచి కొల్లాపూర్ పోయే ప్రయాణికులు ఎండకు చల్లని నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గమనించిన ఎమ్మెల్యే వనపర్తి పట్టణ ప్రజలకు ప్రయాణికులకు చల్లని నీరును అందించేందుకు చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.

## పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు




**మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కొత్తకోట మండల కేంద్రంలో బుధవారం పాదయాత్ర నిర్వహించిన కొత్తకోట కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కొత్తకోట పట్టణం లో ఉన్న అంబా భవాని దేవాలయంలో పూజలు నిర్వహించి కొత్తకోట టౌన్ లో 1వ వార్డ్ , 2వ వార్డ్, 3వ వార్డ్ లలో పాదయాత్ర నిర్వహించి పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశానికి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటి నుండి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులను జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, పై ప్రజలకు వివరిస్తూ రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసి భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడం ఎంత అవసరమో సమావేశం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కొత్తకోట టౌన్ ప్రోగ్రాం టౌన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి శ్రీనివాసులు, మదనాపు రం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఐబుకాన్ మండల అండ్ టౌన్ కోఆర్డినేటర్, కొత్తకోట కిసాన్ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయజ్, నరేందర్ రెడ్డి, సాయిల్ యాదవ్, రవీందర్ రెడ్డి, బాల రాజు , మార్కెట్ చైర్మన్ జిల్లా టౌన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డ్ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.




## హెచ్సీయు భూముల వేలాన్ని ఆపాలి

**బిబిభూపాల్,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**టీ మీడియా,ఏప్రిల్ 2,గోదావరిఖని :** సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో బుధవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ హాజరై మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని ఈమధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడింది. దీన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తే వాటిని అణచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులపై జులుం చేయించింది. దీన్ని నిరసిస్తూ విద్యార్థులకు అండగా సిపిఎం రాష్ట్ర కమిటీ యునివర్సిటీ ప్రధానగేటు ముందు నిరసన చేయడం జరిగింది. పోలీసులు వచ్చి నాయకులపై,విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి సుమారు 430 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టినారని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు పిలుపివ్వడం జరిగింది. అందులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నేషనల్ మోనిటైజేశన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ భూములు ప్రైవేటు వారికి కట్టబెడితే మేమేం తక్కువ కాదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రైవేటు వారికి అప్పచెప్తుందని ఈ విధానాన్ని విరమించుకోవాలని అన్నారు. లేకుంటే భవిష్యత్ లో ఆందోళనలు ఉద్భతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,రామా చారి,జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, బిక్షపతి,గణేష్, ఎస్.రవీందర్, నాయకులు తుమ్మల రాజా రెడ్డి,నెర్వట్ల నర్సయ్య, నాగమణి, లక్ష్మా రెడీ, నరహరి పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సిపిఎం అఖిల భారత మహాసభ

- మధురైలో ప్రారంభం
- లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో చేతులు
- పార్టీ పొలిట్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్

**టీ మీడియా, ఏప్రిల్ 2, మధురై :** సిపిఎం 24వ అఖిల భారత మహాసభ ఉత్సాహంగా తమిళనాడు మధురైలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభమయ్యాయి. వెణ్మణి అమరవీరులను స్మరించుకుంటూ కళాకారులు గీతాలు ఆలపించారు. వెణ్మణి అమరవీరుల స్మారక పతాకాన్ని కేంద్ర కమిటీ సభ్యులు యు.వాసుకి స్వీకరించి, పార్టీ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎకె. పద్మనాభన్‌కు అందజేశారు. ఆ తరువాత మహాసభ ప్రారంభ సూచికగా సీనియర్ నేత బిమన్‌బసు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ అధ్యక్షతన ప్రారంభ సభ ఆరంభమైంది. మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు కె.బాలకృష్ణన్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరం పార్టీ పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ.. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటాన్ని విజయవంతం చేయడానికి, విస్తృత ఐక్యతను నిర్మించడానికి అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులతో చేతులు కలపడానికి సిపిఎం కట్టుబడి ఉందని పార్టీ పొలిట్ బ్యూరో కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ అన్నారు. వామపక్ష ఐక్యతను బలోపేతం చేయడానికి, వామపక్ష రాజకీయ ప్రమేయాన్ని విస్తరించడానికి ఇది సమయమని పేర్కొన్నారు. నయా-ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు మాత్రమే నిరంతర పోరాటం చేస్తున్నాయని వెల్లడించారు. హిందూత్వ నయా-ఫాసిజాన్ని నిరోధించడానికి వామపక్షాలు కూడా సైద్ధాంతిక పోరాటం చేస్తున్నాయని పేర్కొన్నారు. మన దేశంపై సామ్రాజ్యవాద దాడులను వామపక్షాలు కూడా వ్యతిరేకిస్తున్నాయని ప్రకాష్ కారత్ తెలిపారు.

**సామ్రాజ్యవాద హిందూత్వ కార్పొరేట్ కూటమి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదంతో సన్నిహిత స్నేహం ఉన్న హిందూత్వ-కార్పొరేట్ కూటమికి ప్రతినిధులని ప్రకాష్ కారత్ వివరించారు. డొనాల్డ్ ట్రంప్‌కు స్నేహితుడిమని ఎవరు చెప్పుకుంటున్నారు గౌతమ్ అదానీ మరియు ముఖేష్ అంబానీలకు సన్నిహిత స్నేహితుడు ఎవరు? ఆర్‌ఎస్‌ఎస్‌కు పూర్తిగా విధేయులు ఎవరు అను మూడు ప్రశ్నలకు 'నరేంద్ర మోడీ, బిజెపి' అనే ఒకే సమాధానం వస్తుందని ప్రకాష్ కారత్ అన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ యొక్క హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకువెళుతోందని, తీవ్రమైన నయా-ఉదారవాద విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అదే సమయంలో ఇది నయా-ఫాసిస్ట్ ధోరణులను కూడా ప్రదర్శిస్తోందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ యొక్క ఫాసిస్ట్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగా ముస్లిం సమాజాన్ని నిరంతరం వేటాడుతోందని మండిపడ్డారు. మైనారిటీలను లక్ష్యంగా హిందూత్వ సంస్థలు మత అల్లర్లను సృష్టిస్తున్నారని తెలిపారు. వీరికి బిజెపి పాలిత రాష్ట్రాలలో అధికారుల నుండి మద్దతు, సహాయం అందుతున్నాయని తెలిపారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో పాటు సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సౌహార్ద సందేశాలను ఇచ్చారు. మదురై ఎంపీ వెంకటేశన్ ధన్యవాదాల తీర్మానంతో ప్రారంభ సభ ముగిసింగి. అనంతరం అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన బిమన్‌బసు, సభకు అధ్యక్షత వహించిన మాణిక్ సర్కార్, ప్రారంభోపన్యాసం చేసిన ప్రకాశ్ కరత్ లతో పాటు సౌహార్ద సందేశాలు ఇచ్చిన నేతలకు ఆహ్వాన సంఘం చిరు సత్కారం చేసింది. అనంతరం వేదికపై నేతలందరూ చేతులు కలిపి అభివాదం తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రతినిధుల సమావేశం ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు.

**ప్రకాష్ కరత్ ఉపన్యాసం యధాతథంగా...**

ఈ సెషన్ అధ్యక్షుడు, స్వాగత కమిటీ అధ్యక్షుడు కామ్రేడ్ మాణిక్ సర్కార్, కామ్రేడ్ కె బాలకృష్ణన్, సీపీఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్పీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి దేవరాజన్, ప్రతినిధులు, విశిష్ట అతిథులు మరియు స్నేహితులకు నమస్కారములు..భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) 24వ కాంగ్రెస్ ప్రారంభ సమావేశంలో ఇక్కడ సమావేశమైన వారందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పార్టీ కాంగ్రెస్ అనేది కమ్యూనిస్ట్ పార్టీకి అత్యంత ముఖ్యమైన మరియు అత్యున్నత వేదిక.







పొలిట్ బ్యూరో సమన్వయకర్త ప్రకాశ్ కరత్ ప్రారంభోపన్యాసం



అమరులకు ఘన నివాళులు

## సిపిఎం అఖిల భారత మహాసభ చిత్రమాలిక





ఎర్రజెండాకు సెల్యూట్



ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సౌహార్ద సందేశం



సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా సౌహార్ద సందేశం



ఉర్రూతలూగించిన యువ కళాకారుల డప్పుల ప్రదర్శన



ఎర్రజెండా కవాతు

అందువల్ల ప్రాచీన తమిళ సాహిత్యం మరియు సంస్కృతి యొక్క నైతికతతో నిండిన మరియు ఎనిమిది దశాబ్దాలకు పైగా కార్మికవర్గం మరియు కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రను సామరస్యంగా మిళితం చేసిన మధురై నగరంలో మనం ఈ మహాసభను నిర్వహించడం సముచితం. ఈ సందర్భంగా, కమ్యూనిస్ట్ ఉద్యమానికి చెందిన ప్రముఖ నాయకులు - పి. రామమూర్తి, కె. టి. కె. తంగమణి, ఎన్. శంకరయ్య మరియు కె. పి. జానకి అమ్మాళ్‌లను మనం స్మరించుకుంటున్నాము. వారందరూ మధురై మరియు తమిళనాడులో కమ్యూనిస్ట్ పార్టీ అభివృద్ధికి విశిష్టమైన కృషి చేశారు.

మధురై అనేక మంది కమ్యూనిస్ట్ పార్లమెంటేరియన్లను మరియు శాసనసభ్యులను అందించింది. లోక్‌సభకు ఆరుసార్లు కమ్యూనిస్ట్ ఎంపీలను ఎన్నుకుంది. వారిలో కె.టి.కె. తంగమణి (1957), పి. రామమూర్తి (1967), పి. మోహన్ (1999 మరియు 2004) మరియు ప్రస్తుత అధ్యక్షుడు సు వెంకటేశన్ (2019 మరియు 2024). 1940లో మధురైలో కమ్యూనిస్ట్ యూనిట్ ఏర్పడినప్పటి నుండి, తరాల తరబడి కమ్యూనిస్టులు, కార్మికులు, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల మధ్య పార్టీని ,ఉద్యమాన్ని నిర్మించడానికి పనిచేశారు. ఈ కమ్యూనిస్ట్ పురుషులు మరియు మహిళలందరి సహకారాన్ని మేము గుర్తుంచుకుంటాము.

1997లో ప్రజల ప్రయోజనాలను కాపాడినందుకు స్థానిక నేరస్థులచే చంపబడిన నగరంలోని పార్టీ మున్సిపల్ కౌన్సిలర్, మా అమరవీరుడు కామ్రేడ్ లీలావతి గారికి అంజలి ఘటిస్తున్నాను. ఈ పార్టీ కాంగ్రెస్ మాకు ఒక హృదయ విదారకమైన సమయంలో జరుగుతోంది. పార్టీ కాంగ్రెస్‌కు సన్నాహాలు ప్రారంభించిన పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఇప్పుడు మనతో లేరు. ఈ ఊహించని పరిస్థితిని ఎదుర్కొన్న పొలిట్ బ్యూరో మరియు కేంద్ర కమిటీ 24వ మహాసభ నిర్వహణకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేయడానికి సమిష్టిగా మరియు ఐక్యంగా పనిచేశాయి. మార్క్సిజం సిద్ధాంతం మరియు ఆచరణకు కామ్రేడ్ సీతారాం చేసిన విశిష్ట కృషి, సహకారాలను మనం ఎప్పటికీ గుర్తుంచుకుంటాము.


---

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర లో ఎమ్మెల్యే



**టీ మీడియా, ఏప్రిల్ 2, చిన్న చింతకుంట** :చిన్న చింతకుంట మండలం నెల్లికొండి గ్రామంలో ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా చేపట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ పాదయాత్ర లో పాల్గొని, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్ అనంతరం మాట్లాడుతూ పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. మీ గ్రామానికి కూత వేటు దూరంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతుంది. పల్లమర్రి వద్ద 100 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏ టి సి ఏర్పాటు కాబోతుందని ప్రభుత్వం ఏర్పడ సంవత్సర కాలంలోనే నెల్లికొండి గ్రామంలో 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం ఆయన అన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**టీ మీడియా, ఏప్రిల్ 2 ,ఆత్మకూర్:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా గోల్కొండ కోటను పాలించిన తొలి తెలంగాణ బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూర్ గాంధీ చౌరస్తా దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో తిరుపతయ్య గౌడ్, అలివేందర్ గౌడ్, పిన్నం చర్ల అక్కల మల్లేష్ గౌడ్ వెంకటేష్ గౌడ్, హరీష్ గౌడ్, గిరిధర్ గౌడ్, నరసింహులు గౌడు, చందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చాలా సంతోషకరం



**టీ మీడియా, ఏప్రిల్ 2,వనపర్తి బ్యూరో :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో బుధవారం నాడు గ్రామంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన మాజీ ఎంపిటిసి సిజి గోవర్ధన్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఎంపిటిసి గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం రేషన్ షాపుల ద్వారా పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ చాలా సంతోషమని ఆయన కొనియాడారు.

వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ గారు తీసుకొచ్చారు పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకం , 2 లక్షల రుణమాఫీ , గ్యాస్ సిలిండర్లు , భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తున్నామని రైతుబంధు , యువతకు ఉద్యోగాలు , నిరు ద్యోగులకు రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు ఎన్నో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ చంద్రశేఖర్, పి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సతీష్ కుమార్ రెడ్డి, పి మోహన్ రెడ్డి, మల్లెల వేణు రాములు, కిష్టారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళకు రక్షణ కరువు

**నందిమల్ల.శారద**

**బి.ఆర్.ఎస్ మహిళా నాయకులు**



**టీ మీడియా, ఏప్రిల్ 2, వనపర్తి బ్యూరో :** ఊరుకొండ బాధితురాలి ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. దేవాలయాల పరిసర ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టాలి. రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై పెరిగిన లైంగిక దాడులు, శాంతి భద్రతలు కాపాడడంలో ప్రభుత్వం విఫలం అయిందని నందిమల్ల.శారద బి.ఆర్.ఎస్ మహిళా నాయకులు , మాజీ కౌన్సిలర్ అరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళకు రక్షణ కరువైందని నందిమల్ల.శారద ఆవేదన వ్యక్తం చేశారు. ఊరుకొండ అంజనేయ స్వామిని దర్శించుకొన్న మహిళపై దుండగులు అత్యాచారం చేయడం దారుణమని అన్నారు. పవిత్ర దేవాలయాల పరిసరాలలో మహిళపై దాడి జరగడం అత్యంత దురదృష్టకరం అని ఈ సంఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆమెకు ఎక్సగ్రేసియ,ప్రభుత్వ ఉద్యోగం కల్పించి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. గతములో దేవాలయములో పనిచేస్తున్న ప్రైవేట్ ఉద్యోగి అనేక అక్రమాలకు పాల్పడడం అతనిపై అధికారులు చర్యలు తీసుకోక పోవడం వల్ల ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని రాజధాని నడిబొడ్డులో విదేశీ మహిళపై అత్యాచారము జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలని నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.

## నిధులు కేంద్రానివి సోకులు రాష్ట్రానివి



**టీ మీడియా ,ఏప్రిల్ 2, నర్వ :**రేషన్ బియ్యం పై రేవంత్ సర్కార్ తప్పుడు ప్రచారం చేస్తుందని5కిలోలు కేంద్ర ప్రభుత్వం,1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంది. వాడవాడల కాంగ్రెస్ నేతలు,ప్రజా ప్రతినిధులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అద్భుత పథకంగా జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మాత్రం కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సొమ్మొకడిది..సోకొకడిది"అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారం నడుస్తుందని, కరోనా సమయం నుండి కేంద్ర ప్రభుత్వమే ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగాభరిస్తున్నట్లు, మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ బియ్యం పథకం కోసం కేంద్ర ప్రభుత్వం పదివేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని,కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చేసే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పదివేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలలో చెప్పడం సిగ్గుచేటని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మండిపడ్డారు. అదేవిధంగా ప్రజా సంక్షేమం అప్పులే పుట్టట్లేదు, ఖజానా ఖాళీ అయింది, అని చేతులెత్తేసిన మీకు సన్న బియ్యానికి డబ్బులెక్కడ నుంచి వచ్చినవి అని ఈ సందర్భముగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలన అని డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ నేతలు తాము ఇచ్చిన ఎన్నికల హామీలు కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళా భరోసా కింద ప్రతి మహిళకు 2500 నగదు,4,000/- వృధాప్య పింఛన్ ఇవ్వలేదు, కౌలు రైతులకు 12,000/- ఇవ్వలేదు, మహిళలకు స్కూటీలు ఇవ్వలేదు,పూర్తిగాని రైతు భరోసా, ఇలా అన్ని పథకాలు పక్కకు పెట్టి, "అత్త సొమ్ము అల్లుడు దానం "అన్న చందంగా కాంగ్రెస్ సర్కార్ ప్రచారం చేసుకుంటుందని,త్వరలోనే భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధిని,ప్రజలకు జరుగుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తామని,రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో తెలుస్తుందని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.

## 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి..

**పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది:**

**పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**



**టీ మీడియా,ఏప్రిల్ 2,గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు,హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు బుధవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని,ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం,మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని,మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఎఓ శ్రీనివాస్,ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్,మనోజ్ కుమార్,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనాన్ని కస్టమర్లకు అందించాలి

**-ఇందిరా క్యాంటిన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**టీ మీడియా,ఏప్రిల్ 2,పెద్దపల్లి బ్యూరో :**క్యాంటీన్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో క్యాంటీన్ కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది,ఇతర కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. క్యాంటీన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటు క్వాలిటీ మైంటైన్ చేయడం,పరిసరాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని,అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకర్ ను అభినందించిన జిల్లా కలెక్టర్



**టీ మీడియా,ఏప్రిల్ 2,పెద్దపల్లి బ్యూరో :**గ్రూప్ - 1 పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన మంథని కి చెందిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో తనను కలిసిన గ్రూప్ 1 అభ్యర్థి జక్కుల అరుణ కుమార్ ను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పోటీ పరీక్షల్లో మంథని మండలం ఖాన్ సాయి పేట గ్రామానికి చెందిన జక్కుల అరుణ్ కుమార్ రాష్ట్రస్థాయిలో 114వ ర్యాంకు,మల్టి జోనల్ 1 స్థాయిలో 64వ ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంతోషం వ్యక్తం చేస్తూ సంబంధిత విద్యార్థిని, అతని తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,తల్లిదండ్రులు మల్లేశ్వరి,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.